ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



పెద్దపల్లి
జిల్లా వార్తలు
5★ శుక్రవారం 16 ఆగస్టు 2024



పోలీసుల నుంచి గౌరవ వందనాన్ని స్వీకరిస్తున్న రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నేరెళ్ల శారద

రైతు సంక్షేమమే ప్రథమ లక్ష్యం



ప్రసంగిస్తున్న నేరెళ్ల శారద



దేశ నాయకులకు నివాళులర్పిస్తున్న రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద



జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద

- అసాధ్యమన్న రుణ మాఫీని ఏక కాలంలో చేశాం
- జిల్లాలో 43,125 మంది రైతులకు రూ.273 కోట్ల రుణ మాఫీ
- మహాలక్ష్మితో మహిళలకు రూ.60.32 కోట్లు ఆదా
- గృహజ్యోతి ద్వారా ఉచితంగా రూ.21.69 కోట్లు బిల్లులు
- స్వాతంత్ర్య వేడుకల్లో రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నేరెళ్ల శారద

(ఆంధ్రజ్యోతి, పెద్దపల్లి)

రైతు సంక్షేమమే ప్రథమ లక్ష్యంగా ఈ ప్రభుత్వం పని చేస్తున్నదని, ఏక కాలంలో రుణ మాఫీ చేయడం అసాధ్యమని గత ప్రభుత్వం చెప్పిన అంశాన్ని సుసాధ్యం చేసిన ప్రజా ప్రభుత్వం ఇది అని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నేరెళ్ల శారద అన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 43,125 మంది రైతులకు 273 కోట్ల 82 లక్షల రుణమాఫీ చేశామని, మహాలక్ష్మి ద్వారా మహిళలకు రూ.60.32 కోట్లు ఆదా చేశామన్నారు. రైతు భరోసా పథకాన్ని త్వరలోనే ప్రారంభిస్తామని అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో ఆవరణలోగల పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన స్వాతంత్ర్య వేడుకలకు హాజరైన ఆమె జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించి జిల్లా ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ముందున్నదన్నారు. అభయ హస్తం హామీలను ఒక్కటొక్కటిగా అమల్లోకి తీసుకవస్తున్నారని అన్నారు. 'ఏ పనైనా ఆగవచ్చు.. కానీ వ్యవసాయం ఆగదు' అని దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ చెప్పిన మాటలను బలంగా విశ్వసిస్తున్నదని అన్నారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం 2 లక్షల వరకు రుణ మాఫీ పథకాన్ని అమల్లోకి తీసుకువచ్చామన్నారు. గత ప్రభుత్వ హయాంలో రైతుబంధు పథకం పెట్టుబడి సాయం పంటలు సాగుచేస్తున్న రైతులకే గాకుండా అనర్హులకు అందించి ప్రజాధనాన్ని వృధా చేశారని విమర్శించారు. ఈ పథకాన్ని వ్యవసాయం చేసే రైతులకు మాత్రమే అందించే విధంగా ప్రభుత్వం కసరత్తు చేస్తున్నదని తెలిపారు. భూమిలేని రైతులకు సైతం 12 వేలు ఇవ్వనున్నామన్నారు. ప్రకృతి వైపరీత్యాల కారణంగా రైతులు నష్టపోకుండా ఉండేందుకు పంటల బీమా పథకాన్ని తీసుకు వస్తున్నామని, సన్న ధాన్యం పండించే రైతులకు రూ. 500 బోనస్ ఇవ్వనున్నామన్నారు. ధరణి పోర్టల్‌లో పెండింగులో ఉన్న 43,064 దరఖాస్తులను పరిష్కరించామన్నారు. ఆయిల్ పామ్ సాగుపట్ల రైతులను ప్రోత్సహించేందుకు సబ్సిడీపై ఆయిల్‌పామ్ మొక్కలు, డ్రిప్ పరికరాలు అందిస్తున్నామన్నారు. ఈ ఏడాది జిల్లాలో 1976 ఎకరాల్లో పంటను విస్తరించాలనే లక్ష్యంతో పని చేస్తున్నామని వివరించారు.



విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన..

● సంక్షేమానికి ప్రత్యేక కృషి..

జిల్లాలోగల అంగన్‌వాడీ కేంద్రాలను పూర్వ ప్రాథమిక విద్యా కేంద్రాలుగా మారుస్తూ ప్రభుత్వం నిర్ణయిం తీసుకున్నదని నేరెళ్ల శారద చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీల సంక్షేమానికి పలు కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉచిత వైద్య సేవలను రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు ప్రభుత్వం పెంచిందని, 163 కొత్త వ్యాధులను ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుక వచ్చామని తెలిపారు. అటవీ శాఖ ద్వారా జిల్లాలో 26 లక్షల మొక్కలు నాటి వాటి సంరక్షణకు చర్యలు తీసుకుంటున్నామని, ఎక్సైజ్ శాఖ ద్వారా 8,980 ఈత, ఖర్జూర మొక్కలను నాటామన్నారు. జిల్లాలో ఉన్నటు వంటి యువతకు ఉపాధి కల్పించేందుకు కావాల్సిన నైపుణ్య శిక్షణ కోసం టాస్క్ కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. విద్యా శాఖ ద్వారా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా రూ. 13.78 కోట్లు వెచ్చించి 493 పాఠ శాలల్లో అభివృద్ధి పనులు పూర్తి చేశామని పేర్కొన్నారు. జిల్లాలో శాంతిభద్రతలను కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామని యువత గంజాయి, డ్రగ్స్‌కు అలవాటు పడకుండా ఉండేందుకు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని, వాటిని విక్రయించే వారి పట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తున్నదని అన్నారు. జిల్లా అభివృద్ధి కోసం, సంక్షేమ పథకాల అమలు కోసం పాటు పడుతున్న వారందరికీ నేరేళ్ల శారద అభినందనలు తెలిపారు. అనంతరం వివిధ శాఖల్లో ఉత్తమ సేవలు అందించిన అధికారులు, ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ కోయ శ్రీహర్ష, జిల్లా జడ్జి హేమంత్ కుమార్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు, మహిళా కమిషన్ సభ్యురాలు కఠారి రేవతిరావు, అదనపు కలెక్టర్లు జీవీ శ్యాంప్రసాద్‌లాల్, జె అరుణశ్రీ, డీసీపీ ఎం చేతన, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులు రూపొందించిన హెల్మెట్‌తో..

గ్యారంటీ పథకాలకు 2,40,667 దరఖాస్తులు..

అభయ హస్తం గ్యారంటీ పథకాల కోసం 2,40,667 దరఖాస్తులు రాగా, వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేశామని నేరెళ్ల శారద అన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో జిల్లాలో ఇప్పటివరకు మహిళకు కోటి 31 లక్షలకు పైగా జీరో టిక్కెట్లు అందించి రూ.60.32 కోట్లు ఆదా చేశామన్నారు. రూ. 500కే గ్యాస్ సిలిండర్ పథకం ద్వారా 1,59,743 సిలిండర్లను సబ్సిడీపై సరఫరా చేసి, సంబంధిత లబ్ధిదారుల ఖాతాల్లో రూ. 4.77 కోట్లు జమ చేశామన్నారు. గృహజ్యోతి ద్వారా ఈ ఏడాది మార్చి నుంచి 5,36,304 జీరో బిల్లులు జారీ చేసి విద్యుత్ పంపిణీ సంస్థలకు ప్రభుత్వం రూ. 21.69 కోట్లు చెల్లించదన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఒక్కో నియోజకవర్గానికి 3,500 ఇళ్లు కేటాయించారని, ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు రూ.6 లక్షలు, ఇతరులకు రూ.5 లక్షలు ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఇస్తుందన్నారు. యాసంగి సీజన్‌లో రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు జిల్లాలో 311 కేంద్రాలను ఏర్పాటు చేసి రూ.733 కోట్లతో 3,35,616 మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని కొనుగోలు చేసి 48 గంటల్లో రైతులకు చెల్లింపులు చేశామన్నారు. స్వశక్తి మహిళలను లక్షాధికారులను చేసేందుకు ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని ప్రభుత్వం రూపొందించిందన్నారు. జిల్లాలో 30 స్టిచ్చింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి పాఠశాల విద్యార్థుల ఏకరూప దుస్తులను కుట్టే పనిని అప్పగించామన్నారు. మహిళా క్యాంటీలు, ఇతర వ్యాపార సంస్థలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇందిరా జీవిత బీమా పథకం కింద మహిళా సంఘాల్లో ఉన్న సభ్యులకు రూ. 10 లక్షల ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పిస్తామన్నారు. మున్సిపాలిటీల్లో మౌలిక వసతులు కల్పించేందుకు రూ.314.92 కోట్ల వ్యయంతో పనులు చేపట్టామన్నారు.



జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్ వద్ద..



మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్ పరిశీలన..



మహిళా సంఘాలకు చెక్కుల పంపిణీ..



మిలిటరీ దుస్తులు ధరించిన విద్యార్థులతో..

రూ.51.30 కోట్ల విలువగల ఆస్తుల పంపిణీ

పెద్దపల్లి, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మహిళా సంఘాలకు 51 కోట్ల 30 లక్షల విలువైన ఆస్తులను గురువారం రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నేరేళ్ల శారద అందజేశారు. చైతన్య జ్యోతి జిల్లా మహిళా సమాఖ్య సంఘం పరిధిలోని 433 సంఘాలకు 45 కోట్ల 14 లక్షల 80 వేల రూపాయల విలువ గల బ్యాంకు లింకేజీ రుణం చెక్కు చెక్కును ముఖ్య అతిథి అందించారు, 48 మెప్మా సంఘాలకు 5 కోట్ల 23 లక్షల 50 వేలు విలువ చేసే రుణాలను పంపిణీ చేశారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద 58 కుటీర పరిశ్రమల ఏర్పాటుకు 92 లక్షల 50 వేల రుణాన్ని అందజేశారు.

● అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని చిన్నారులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు వీక్షకులను ఆకట్టుకున్నాయి. పెద్దపెల్లి మహాత్మ జ్యోతిబాపూలే విద్యార్థులు దేశ్ దేశ్ కీ రంగీలా, గాయత్రి స్కూల్ విద్యార్థులు మేరా భారత్ కో సలాం, జిల్లా ప్రజా పరిషత్ బాలికల పాఠశాల విద్యార్థులు ఇదే మన భారతం, కాకతీయ అరబిందో స్కూల్ విద్యార్థులు ఇండియా వాలే, శ్రీరాంపూర్ మండలంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయం విద్యార్థులు జగతి సిగలో జాబిలమ్మ అనే గేయాలపై చేసిన ప్రదర్శనలు అలరించాయి. అనంతరం ముఖ్యఅతిథి రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ మహిళా శిశు సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్ లను పరిశీలించారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయిలో ఎంపికైన 9 వినూత్న ఆవిష్కరణలను విద్యార్థులు ప్రదర్శించగా వాటిని పరిశీలించారు. అంతకు ముందు 142 మంది ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందజేశారు.

● జడ్పీ కార్యాలయంలో జెండావిష్కరించిన కలెక్టర్

జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో జడ్పీ ప్రత్యేక అధికారి కోయ శ్రీహర్ష జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులకు నోట్ బుక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో నరేందర్, సూపరింటెండెంట్ రమేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

● బీఆర్‌ఎస్ కార్యాలయంలో తలకిందులుగా జెండావిష్కరణ

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆయన జెండా ఆవిష్కరిస్తున్న క్రమంలో జెండా తలకిందులుగా ఉండడాన్ని అక్కడున్న వాళ్లు గమనించి వెంటనే కిందకు దింపి సరిచేసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, టీఎస్‌టీఎస్ మాజీ చైర్మన్ డాక్టర్ రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

142 మంది ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు



రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నేరెళ్ల శారద చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకుంటున్న జిల్లా వ్యవసాయ శాఖాధికారి ఆదిరెడ్డి



సర్వే ల్యాండ్స్ ఏడీ శ్రీనివాస్, సివిల్ సప్లయ్ డీఎం శ్రీకాంత్‌రెడ్డి, లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకటేశ్, డీఎఫ్‌వో సీహెచ్ శివయ్య, జడ్పీ సీఈవో నరేందర్



పీఆర్ ఈఈ బి గిరీష్‌బాబు, పెద్దపల్లి ఆర్‌డీవో గంగయ్య, పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ, గోదావరిఖని ఏసీపీ మడత రమేష్, డీఆర్‌డీవో ఆర్ రవీందర్

పెద్దపల్లి, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని ఆయా ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ సేవలను అందించిన 142 మంది అధికారులు, ఉద్యోగులకు రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద ప్రశంసా పత్రాలను గురువారం పెద్దపల్లిలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా అందజేశారు.

● జిల్లా అధికారులు: సర్వే ల్యాండ్స్ ఏడీ బి శ్రీనివాస్, సివిల్ సప్లయ్ డీఎం ముప్పిడి శ్రీకాంత్ రెడ్డి, డీఏఓ దోమ ఆదిరెడ్డి, లీడ్ బ్యాంక్ మేనేజర్ సీహెచ్ వెంకటేశ్, డీఆర్‌డీఓ ఆర్ రవీందర్, డీఎఫ్ఓ సీహెచ్ శివయ్య, జడ్పీ సీఈఓ నరేందర్, పీఆర్ ఈఈ బి గిరీష్ బాబు, పెద్దపల్లి ఆర్‌డీఓ బి గంగయ్య, పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ, గోదావరిఖని ఏసీపీ మడత రమేష్, ఏఆర్ ఏసీపీ సి ప్రతాప్‌లు ప్రశంసాపత్రాలు అందుకున్నారు.

● రెవెన్యూ శాఖ: రామగిరి తహసీల్దార్ రాంచందర్‌రావు, మంథని డీటీ టి సంతోష్‌సింగ్, కలెక్టరేట్ సీసీలు బి రాజేంద్రప్రసాద్, వి నవీన్ చంద్ర, ఏ సాగర్, పెద్దపల్లి ఆర్ఐ రాజిరెడ్డి, సీనియర్ అసిస్టెంట్లు స్వర్ణలత, కె చంద్రమోహన్, ఎండీ వాజహత్ అలీ, జూనియర్ అసిస్టెంట్లు టి స్వప్న, సాయి క్రిష్ణ, పురుషోత్తం, టైపిస్టులు కె విజయ, పుప్పాల సుకుమార్, రికార్డు అసిస్టెంట్లు బి సదానందం, కుమార్, ఓఎస్ ఎండీ నవాబ్, తిరుపతి, డ్రైవర్ శ్రీనివాస్, అభిలాష్‌లు అందుకున్నారు.

● పోలీస్ శాఖ: సుల్తానాబాద్ సీఐ జి సుబ్బారెడ్డి, పెద్దపల్లి, ధర్మారం, బసంత్‌నగర్, సుల్తానాబాద్, కాల్వశ్రీరాంపూర్ ఎస్ఐలు జె లక్ష్మణ్‌రావు, ఎస్ లక్ష్మణ్, ఆర్ స్వామి, సీహెచ్ శ్రావణ్ కుమార్, బి ఓంకార్ యాదవ్, ఏఎస్ఐ శారద, హెడ్ కానిస్టేబుళ్లు వి కోటేశ్వర్, సీహెచ్ రాజేశం, పీసీలు వి అశోక్, జి రమేష్, బి విజయ్ కుమార్, కె అనిల్ కుమార్, కె హరిష్, ఏఆర్‌హెచ్‌సీలు పి శివకుమార్, బి సైడి, పీసీలు ఎం సంపత్, పి మల్లేష్, టి రాజేందర్, హోంగార్డులు టి రాజయ్య, ఓ రమేష్, డి లక్ష్మన్, ఈ ప్రమీల, బి విజయ, సీఐడీ డీఎస్పీ సీహెచ్ శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్ బి రాంప్రసాద్, ఇంటలిజెన్స్ హెడ్ కానిస్టేబుల్ ఏ విజయ్‌కుమార్ ప్రశంసాపత్రం అందుకున్నారు.

● వ్యవసాయ, ఇతర శాఖలు: కనగర్తి ఏఈఓ ఎం సతీష్, జూలపల్లి ఏఓ పి ప్రత్యూష, సర్వేయర్ పి సునీల్, కమాన్‌పూర్ ఎస్ఓ వి సంతోష్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఎం శ్రీనివాస్, సుల్తానాబాద్ విండో సీఈఓ బి సంతోష్, సివిల్ సప్లయ్ టైపిస్టు ఆర్ స్రవంతి, డీఆర్‌డీవో నుంచి ధర్మారం ఏపీవో ఎం రవి, రామగిరి ఈసీ ఆర్ లక్ష్మణ్, టీఏ జి కుమార్, సీఓ జె రజిత్ కుమార్, ఎఫ్ఏ కె సంపత్, ఏపీఎం జి గీత, సీసీ వి బాపు, ఏఏ ఎం ప్రహ్లాద్, వీవోఏ జి దేవిక, పెద్దాపూర్ వీవో లక్ష్మి నర్సింహా, డిప్యూటీ సివిల్ సర్జన్ డాక్టర్ టి రవీందర్, జనరల్ సర్జరీ డాక్టర్ పి సాయి ప్రసాద్, ఎంపీహెచ్ఏ బి సరస్వతీ, ఆశా వర్కర్ ఎం మంగ, ల్యాబ్ టెక్నీషియన్ ఎం సురేష్, ఆర్‌టీవో జూనియర్ అసిస్టెంట్ ఏ సురజిత్ రావు, డీసీఈబీ అసిస్టెంట్ సెక్రెటరీ ఎం నరేష్, గుంజపడుగు వెటరినరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ టి రవి, ఎండోమెంట్ ఈవో ఎం శంకరయ్య, అటవీ శాఖ ఎఫ్ఆర్‌వోలు సీహెచ్ నాగయ్య, పి సోనీ కిరణ్, కె తిరుపతి, డీఈఓ ఎస్ సామ్యూల్ పాల్, నీటి పారుదల శాఖ ఏఈఈ బి శ్రీనివాస్, లస్కర్ ఎస్ కొమురయ్యలకు ప్రశంసా పత్రాలు అందజేశారు.

● మున్సిపల్ శాఖ: పెద్దపల్లి శానిటరీ ఇన్‌స్పెక్టర్ కె రాంమోహన్, ఓఎస్ తొగరి తార, జనగామ సాయి వర్మ, రామగుండం, పెద్దపల్లి కమిషనర్లు సీహెచ్ శ్రీకాంత్, ఎ వెంకటేశ్, ఆర్‌పీ పీక సరిత, సీవో పి శమంతకమణి, డీఈఓ ఎం జ్యోతి, ఆర్‌పీ లు సీహెచ్ వనజ, ఎస్ స్వప్న, జి రేణుక, మెప్మా జేఏ టి హరికిషన్, మిషన్ భగీరథ డీఈఈ డి రాజ్‌కుమార్, పీఆర్ ఏఈ జి అంజనేయులు, డీపీ జేఏ గోపి, పెద్దపల్లి, ధర్మారం ఎంపీవోలు ఎండీ ఫయాజ్ అలీ, కె రమేష్, నందిమేడారం సెక్రెటరీ బి ప్రత్యూష, ఆపరేటర్ ఎస్ శేఖర్,ఎంపీడబ్ల్యూలు వి కళ్యాణి, ఎం స్వామి, ఎక్సైజ్ శాఖ ఎస్ఐ జి జీవన్ రెడ్డి, ఈసీ కె మహేందర్, జడ్పీలో సుల్తానాబాద్, పాలకుర్తి ఎంపీడీవోలు ఎన్ దివ్యదర్శన్‌రావు, పి శశికళ, జడ్పీ సూపరింటెండెంట్ ముద్దసాని రమేష్ కుమార్, ఎలిగేడు ఎస్ఏ బి శ్రీనివాస్, ఓఎస్ పి శ్రీకాంత్, ఎస్సీ అభివృద్ధి శాఖ హాస్టల్ వార్డెన్ జి లావణ్య, సివిల్ సప్లయ్ డీఈవో ఎస్ నాగరాజు, టీఎస్ఎన్‌పీడీసీఎల్‌లో జేఎల్‌ఎంలు వి రాజేందర్, కె గౌతం, సబ్ ఇంజనీర్ సీహెచ్ సందీప్, జేఏఓ జి నరేష్, సంక్షేమ శాఖ పెద్దపల్లి సీడీపీవో కె కవిత, ఏఎంహెచ్ సీహెచ్ రాజేశ్వరీ, ఏ తారవతి, సీసీఐ కౌన్సిలర్ సీహెచ్ సమత, ఎన్టీపీసీ సీఎస్ఆర్ యూనిట్, సింగరేణి ఆర్‌జీ జీఎం 2 ఎల్‌వీ సూర్యనారాయణ, సీఎం 3 ఎన్ సుధాకర్‌రావు, ఎఎస్ఎం స్పెషలిస్టు డాక్టర్ పిల్లి కిరణ్ ప్రశంసాపత్రాలను అందుకున్నారు.

స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను నెరవేర్చాలి

- అడిషనల్ డీసీపీ(అడ్మిన్) రాజు



జెండాను ఆవిష్కరిస్తున్న అడిషనల్ డీసీపీ(అడ్మిన్) రాజు

కోల్‌సిటీ, ఆగస్టు 15: స్వాతంత్ర్యం కోసం సర్వస్వం ధారపోసిన సమర యోధుల ఆశయాలను నెరవేర్చేందుకు కృషి చేయాలని రామగుండం అడిషనల్ డీసీపీ(అడ్మిన్) సీ రాజు పేర్కొన్నారు. గురువారం కమిషనరేట్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోలీసులచే గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన త రువాత సుపరిపాలనలో దేశం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. పోలీసులుగా సమాజంలో సమగ్రతకు, శాంతి స్థాపనకు కృషి చేయాలన్నారు. ఎళ్లవేళలా ప్రజలకు అందుబాటులో నీతినిజాయితీగా సేవలందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ రమేష్, ఎస్‌బీ ఏసీపీ రాఘవేంద్రరావు, టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మల్లారెడ్డి, ట్రాఫిక్ ఏసీపీ నర్సింహులు, ఆర్ఐలు దామోదర్, శ్రీనివాస్, సూపరింటెండెంట్ మదన్‌కుమార్, సీసీ పవన్‌రాజ్, గౌస్, సిబ్బంది పాల్గొన్నారు.





తల్లిని పట్టించుకోని కుమారులపై కేసు

మానకొండూర్, ఆగస్టు 15: తల్లిని భోజనం పెట్టకుండా పట్టించుకోని కుమారులపై గురువారం కేసు నమోదు చేసినట్లు సీఐ సదన్‌కుమార్ తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని వెల్ది గ్రామానికి చెందిన వడ్లూరి మల్లమ్మ (75) భర్త కనుకయ్య రెండేళ్ల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ దంపతులకు ఇద్దరు కుమార్తెలు, ఇద్దరు కుమారులు ఉన్నారు. అందరికీ పెళ్లిళ్లు చేశారు. కనుకయ్య సింగరేణిలో ఉద్యోగం చేశాడు. రిటైర్డు అయిన అనంతరం స్వగ్రామంలో రెండు ఎకరాల భూమిని కొనుగోలు చేసి వ్యవసాయం చేస్తు కుటుంబాన్ని పోషించుకునేవాడు. వృద్ధాప్యం రావడంతో ఇద్దరు కుమారులు వడ్లూరి కిష్టయ్య, వడ్లూరి కిరణ్‌కు చెరో ఎకరం భూమితో పాటు ఇల్లును సైతం సమానంగా పంపిణీ చేశాడు. తండ్రి మృతి చెందడంతో తల్లికి చెరో నెల భోజనం పెట్టాలని నిర్ణయించారు. పెద్ద కుమారుడు గ్రామంలోనే ఉంటున్నాడు. చిన్న కొడుకు ఉపాధి నిమిత్తం హైదరాబాద్‌లో కుటుంబంతో ఉంటున్నారు. చిన్న కొడుకుకు ఇచ్చిన ఇం ట్లోనే చిన్న గదిలో మల్లమ్మ ఉంటు న్నది. కాగా కుమారులు కొద్ది రోజులుగా భోజనం పెట్టకపోవడమే కాకుండా ఇంటి నుంచి గెంటివేశారు. దీంతో మల్లమ్మ ఆరుబయటనే ఆహారం లేకుండా ఉంటుందని గ్రామస్థులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. సీఐ సదన్‌కుమార్ గురువారం గ్రామానికి వెళ్లారు. మల్లమ్మ భర్త కనుకయ్య ఫొటోను చూపిస్తూ సీఐ ఎదుట విలపించింది. ఇంటికి వేసిన తాళాలను గ్రామస్థులు పగులగొట్టారు. ఈ ఇంటిలోనే ఉండాలని వృద్ధురాలికి సీఐ సూచించారు. అనంతరం గ్రామంలో ఉ న్న పెద్ద కొడుకుకు సీఐ కౌన్సెలింగ్ నిర్వహించారు. వృద్ధురాలి మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

రైస్ మిల్లు నిర్మాణం చేపట్టొద్దు

- రైతుల ఆందోళన

శంకరపట్నం, ఆగస్టు 15: మండలంలోని ఆముదాలపల్లిలో రైస్ మిల్లు నిర్మాణం చేపట్టొద్దని సమీప రైతులు గురువారం ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా దొంగల తిరుపతి, ఎర్ర సంపత్ తదితరులు మాట్లాడుతూ ఆముదాలపల్లి గ్రామానికి చెందిన గాజుల శ్రీనివాస్ ఈ మధ్య 271 సర్వే నంబర్‌లో సుమారు ఎకరం స్థలం కొనుగోలు చేశారని చెప్పారు.. రైస్ మిల్లు నిర్మాణం చేపట్టేందుకు పర్మిషన్ కోసం ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. కాగా రైస్‌మిల్లు నిర్మాణం చేపట్టే 271 సర్వే నంబర్‌ను అనుకొని 269/ఏ/2 ఇంటి నిర్మాణం కోసం గతంలో నాలా పర్మిషన్ తీసుకున్నట్లు చెప్పారు.. ఆ స్థలంలో ఇల్లు నిర్మాణం చేసుకుంటామన్నారు. ఇళ్ల స్థలాల పక్కకు రైసమిల్లు నిర్మాణం చేపడితే కాలుష్యంతో తాము ఇబ్బంది పడతామన్నారు. ఈ సమీపంలో గతంలోని బండ్ల బాటను పెద్ద బాటగా చూపించి అనుమతులు పొందుటకు ప్రయత్నిస్తున్నారని వారు ఆరోపించారు. అధికారులు స్పందించి రైస్‌మిల్లు నిర్మాణం చేపట్టకుండా అనుమతులు నిలిపివేయాలని వారు కోరారు.

ఆవు దాడిలో పలువురికి గాయాలు

కోల్‌సిటీ, ఆగస్టు 15: గోదావరిఖని తిలక్‌నగర్, విఠల్‌నగర్‌లలో గురువారం ఓ ఆవు జనంపై దాడి చేసింది. రేబిస్ వ్యాధికి గురైన ఈ ఆవు జనంపై దూసుకువచ్చి దాడి చేసింది. దీంతో పలువురికి గాయాలయ్యాయి. మూడు డివిజన్లకు చెందిన సుమారు 50మంది ఈ ఆవును బంధించేందుకు నానా తంటాలు పడ్డారు. కార్పొరేషన్ శానిటేషన్ సిబ్బంది గోవుల రక్షణ చేసే ఒక స్వచ్ఛంద సంస్థ సభ్యులు ఎట్టకేలకు దానిని బంధించి ఇందిరానగర్‌కు తరలించారు. అగాయి ఆవులపై పిచ్చి కుక్కలు దాడి చేయడం వల్ల అవి రేబిస్ వ్యాధికి గురవుతున్నాయి. ఒక్క వారంలోనే ఈ తరహా మూడు ఘటనలు చోటు చేసుకున్నాయని స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

రోడ్డు ప్రమాదంలో విద్యార్థి మృతి

శంకరపట్నం, ఆగస్టు 15: శంకరపట్నం మండలం మొలంగూర్ శివారులో కరీంన గర్-వరంగల్ రహదారిపై బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో విద్యా ర్థి మృతి చెందాడు. ఈ ప్రమాదంలో మరో యువకుడు గాయపడ్డాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని లింగాపూర్ గ్రామానికి చెందిన గౌరవేణి ప్రశాంత్ బుధవారం రాత్రి తన బైక్ పైన అదే గ్రామానికి చెందిన చల్లూరి నిఖిల్ (15)ను తీసుకొని పెట్రోల్ కోసం మొలంగూర్ ఎక్స్ రోడ్ వద్ద ఉన్న బంక్‌కు వెళ్లారు. ప్లాస్టిక్ సీసాలో పెట్రోల్ తీసుకుని తిరిగి వెళ్తున్నప్పుడు ప్రశాంత్ తన బైక్‌ను అతివేగంగా అజాగ్రత్తగా నడపడంతో బైక్‌పైన వెనకాల కూర్చున్న చల్లూరి నిఖిల్ రోడ్డుపైన పడిపోయాడు. తలకు బలమైన గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. నిఖిల్ తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ కొత్తపల్లి రవి తెలిపారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

జమ్మికుంట, ఆగస్టు 15: జమ్మికుంట పట్టణంలోని హౌసింగ్‌బోర్డు కాలనిలో ఐదు లక్షల నిధులతో చేపట్టే సీసీ రోడ్డు పనులను కౌన్సిలర్ శ్రీపతి నరేష్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ పనులు త్వరగా పూర్తి చేస్తామని తెలిపారు.





ఇండియన్ పోలీస్ మెడల్ అందుకున్న హెడ్ కానిస్టేబుల్


ముఖ్యమంత్రి చేతులమీదుగా మెడల్‌ను అందుకుంటున్న శ్రీనివాస్

కరీంనగర్ క్రైం, ఆగస్టు 15: అత్యుత్తమ సేవలు అందించిన పోలీసులకు అందించే ప్రతిష్ఠాత్మకమైన ఇండియన్ పోలీస్ మెడల్(ఐపీఎం)ను కరీంనగర్ ఇంటెలిజెన్స్ విభాగంలో పనిచేస్తున్న హెడ్ కానిస్టేబుల్ ఉండింటి శ్రీనివాస్ గురువారం హైదరాబాద్‌లో స్వాతంత్ర్య వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. మానకొండూర్‌కు చెందిన శ్రీనివాస్ కానిస్టేబుల్‌గా పోలీసుశాఖలో చేరి ఇప్పటి వరకు సేవా పథకం, 26 క్యాష్ రివార్డులు, 18 జీఎస్ఇలు, 1 కమాండేషన్, 9 ప్రశంసా పత్రాలు అందుకున్నాడు. ధర్మపురి, కరీంనగర్ టూటౌన్, అడవి ముత్తారం, పోత్కపల్లి, కరీంనగర్ వన్‌టౌన్, స్పెషల్ బ్రాంచ్ కరీంనగర్, స్పెషల్ బ్రాంచ్ సిరిసిల్ల, గంభీరావుపేటలో పనిచేశాడు. ప్రస్తుతం కరీంనగర్ ఇంటెలిజెన్స్ విభాగంలో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నాడు.

గోదావరిఖని బస్టాండ్ కాలనీలో వివాదం

- ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ మధ్య గొడవ


దాడిలో గాయపడిన జనగామ స్వప్న

కోల్‌సిటీ, ఆగస్టు 15: గోదావరిఖని బస్టాండ్ కాలనీలో బుధవారం రాత్రి వివాదం చోటు చేసుకుంది. ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, ఐఎన్‌టీ యూసీ నాయకురాలు జనగామ స్వప్న మధ్య గొడవ జరిగింది. పరస్పర దూషణలు, దాడుల వరకు పరిస్థితి వెళ్లింది. ఈ గొడవలో జనగామ స్వప్న తలకు రక్తగాయమైంది. తనపై ఏఐటీయూసీ నాయకులు మడ్డి ఎల్లయ్య, విజయ్, రమేష్, శ్రీనివాస్‌రెడ్డి దాడి చేసినట్టు బాధితురాలు ఆరోపించింది. కాగా తన నివాసంలో బంధువుల కుటుంబ వివాదంపై మాట్లాడుతుండగా స్వప్న అక్కడికి వచ్చి గొడవ చేసిందని ఏఐటీయూసీ నాయకులు మడ్డి ఎల్లయ్య తెలిపారు. ఇరు వర్గాలు పరస్పరం గోదావరిఖని వన్‌టౌన్‌లో ఫిర్యాదు చేశాయి. విచారణ జరుపుతున్నట్టు సీఐ ఇంద్రసేనారెడ్డి తెలిపారు.

హెల్త్ అసిస్టెంట్ వేధిస్తున్నాడని పెట్రోల్ పోసుకున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగి


ఒంటిపై పెట్రోల్ పోసుకున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగి విజయ్‌కుమార్

కోల్‌సిటీ, ఆగస్టు 15: పెద్దపల్లి జిల్లా రామగుండం కార్పొరేషన్ శానిటేషన్ విభాగంలో పనిచేసే అవుట్ సోర్సింగ్ ఉద్యోగి విజయ్‌కుమార్ గురువారం ఒంటిపై పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యకు యత్నించాడు. నగరపాలక సంస్థలో డీజిల్ బాధ్యతలు చూసే హెల్త్ అసిస్టెంట్ తనను వేధిస్తున్నాడని ఆరోపించాడు. గురువారం స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా కార్యాలయ ఆవరణలో మేయర్ అనీల్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రసంగిస్తుండగా అక్కడికి చేరుకున్న విజయ్‌కుమార్ ఒంటిపై పెట్రోల్ పోసుకున్నాడు. వెంటనే పక్కన ఉన్న శానిటేషన్ ఉద్యోగులు, కార్మికులు అడ్డుకుని దూరంగా లాక్కువెళ్లారు. తనను హెల్త్ అసిస్టెంట్ కిరణ్ కుమార్ నానా రకాలుగా వేధిస్తున్నాడని, ట్రాలీ డ్రైవర్ అయిన తనకు ట్రాలీ ఇవ్వకుండా పలు ఇబ్బందులకు గురిచేస్తున్నాడని ఆరోపించాడు. ఒకరోజు రామగుండం, ఒక రోజు యైటింక్లయిన్‌కాలనీ అంటూ ఇష్టానుసారంగా పంపుతున్నాడని, డబ్బులు ఇచ్చిన వారికి డ్రైవర్ జాబితాలో వేతనాలు ఇచ్చి తనకు మాత్రం వేతనాలు ఇవ్వడం లేదని ఆరోపించారు. అలాగే ఈ విషయమై రాష్ట్ర ఎస్‌సీ కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణకు విజయ్ కుమార్ ఫిర్యాదు చేశారు. సమస్యను పరిశీలించి తగిన న్యాయం చేయాలని ఆయన మేయర్ బంగి అనీల్ కుమార్‌కు సూచించారు.

కోలాహలంగా తీజ్ పండుగ

గంభీరావుపేట, ఆగస్ట్ 15: రాజన్న సిరిసిల్ల జిల్లా, జగిత్యాల జిల్లాల్లో పలు చోట్ల గురువారం తీజ్ పండుగను కోలాహలంగా నిర్వహించారు. గంభీరావుపేట మండలం లింగన్నపేటతండ, జగదాంబతండాల్లో గురువారం తీజ్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. గోధుమలతో చేసిన తీజ్‌ను తొమ్మిది రోజుల పాటు పూజిస్తారు. తొమ్మిది రోజుల అనంతరం సంప్రదాయంగా నృత్యాలతో వెళ్లి సమీప చెరువుల్లో గోదుమనారు తీజ్‌ను నిమజ్జనం చేశారు. పెద్ద సంఖ్యలో రెండు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం: మండలంలోని తిమ్మాపూర్ తాండ గ్రామంలో గురువారం తండా ప్రజలు తీజ్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు నృత్యాలు, ఆటపాటలు అకట్టుకున్నాయి. మహిళలు ఎంతో నిష్ఠతో గోధుమ గడ్డిని పెంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూడ శ్రీకాంత్‌రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు దూదిగం గంగాధర్, కిసాన్ సెల్ అధ్యక్షులు క్యాతం తిరుపతిరెడ్డి, నాయకులు మహిపాల్ నాయక్, శేఖర్‌రెడ్డి, అశోక్ పాల్గొన్నారు.

కథలాపూర్: మండలంలోని రాజారాం తండాలో గురువారం జరిగిన తీజ్ ఉత్సవాల్లో వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గిరిజనుల సాంప్రదాయ పండగ తీజ్ వేడుకలను నిర్వహించారు. ఎమ్మెల్యేకు గిరిజ నులు ఘన స్వాగతం పలికారు. మొలకెత్తిన విత్తనాలను తలపై పెట్టుకుని ఊరి చివర దాకా చిన్నారులు, మహిళలు డప్పు చప్పుళ్లతో చేరుకున్నారు. కార్యక్రమంలో నాగరాజు, తిరుపతినాయక్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.


రాజారాం తండాలో తీజ్ ఉత్సవాల్లో పాల్గొన్న విప్ ఆది శ్రీనివాస్


తిమ్మాపూర్ తండాలో తీజ్ ఉత్సవాలు నిర్వహిస్తున్న మహిళలు


లింగన్నపేటలో తీజ్‌ను ఊరేగిస్తున్న యువతులు

కాకతీయ కాలువకు కొనసాగుతున్న నీటి విడుదల


శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో నీటి నిల్వలు

జగిత్యాల, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుంచి కాకతీయ కాలువకు నీటి విడు దలను గురువారం అధికారులు కొనసాగించారు. ప్రాజెక్టు నుంచి కాకతీయ కాలువకు 3,000 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. ఎస్సారెస్పీలోకి 4,303 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చి చేరుతోంది. ప్రాజెక్టులో ప్రస్తుతం 48.07 టీఎంసీల నీరు నిల్వ ఉంది. మిషన్ భగీరథ, సాగు నీటి కాలువలు, ఇతర అవసరాలకు 4,303 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు.

మిడ్ మానేరులోకి ఎత్తిపోతలు

పెద్దపల్లి, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి మిడ్ మానేరులోకి ఎత్తిపోతలు కొనసాగుతున్నాయి. గురువారం సాయంత్రం వరకు ప్రాజెక్టులోకి ఎగువ ప్రాంతం నుంచి 1,537 క్యూసెక్కుల వరద నీరు వస్తుండగా నంది, గాయత్రి పంప్‌హౌస్‌ల ద్వారా మిడ్ మానేరులోకి ఒక మోటార్ ద్వారా 3,150 క్యూసెక్కుల నీటిని ఎత్తిపోస్తున్నారు. ఎన్టీపీసీకి, హైదరాబాద్, ఆయా నియోజకవర్గాల ప్రజల తాగు నీటి అవసరాల కోసం 452 క్యూసెక్కుల నీటిని సరఫరా చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 20.175 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 13.824 టీఎంసీల నీళ్లు మాత్రమే ఉన్నాయి. ప్రాజెక్టు ఎగువ ప్రాంతంలో వర్షాలు లేక వరద తగ్గుముఖం పట్టడంతో కేవలం ఒక మోటార్ నుంచే నీటిని ఎత్తిపోస్తున్నారు.

లారీపై నుంచి పడి హమాలీ మృతి

సుల్తానాబాద్, ఆగస్టు 15: గోదాములో పనిచేసే ఓ హమాలీ రాత్రి గదిలో ఉక్కపోత భరించలేక లారీపై పడుకొని నిద్రపోయాడు. ప్రమాదవశాత్తు నిద్రలో కింద పడడంతో తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో మృతిచెందాడు. సుల్తానాబాద్ పట్టణంలోని రైల్వే స్టేషన్ పక్కనున్న ఓ గోదాములో బీహార్‌కు చెందిన నీతూ కుమార్ సదా(22) అనే హమాలీ పని చేస్తున్నాడు. బుధవారం రాత్రి గోదాం ఆవరణలో ఉన్న కార్మికుల గదిలో ఉక్కపోతగా ఉండడంతో గోదాం ఆవరణలో ఉన్న ఓ లారీపై పడుకున్నాడు. నిద్రలో లారీపై ఉన్న కవర్ జారీ అతను కిందపడడంతో తలకు బలమైన గాయమైంది. స్థానికంగా చికిత్స అనంతరం అతడిని ఎంజీఎంకు తరలిస్తుండగా గురువారం మృతిచెందాడు. తండ్రి త్రిభువన్ సదా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రావణ్ కుమార్ తెలిపారు.

చికిత్స పొందుతూ యువకుడు..

సుల్తానాబాద్, ఆగస్టు 15: ప్రేమ విఫలమై ఓ యువకుడు ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. ఐదు రోజుల తర్వాత ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. సుల్తానాబాద్ మున్సిపాలిటీ విలీన గ్రామమైన సుగ్లాంపల్లికి చెందిన చెలకల వినయ్(21) ఈనెల 9న పురుగుల మందు తాగాడు. ఈ మేరకు ఓ సెల్ఫీ వీడియో కూడా సోషల్ మీడియాలో పెట్టాడు. కుటుంబ సభ్యులు వెంటనే ఆస్పత్రిలో చేర్పించగా, చికిత్స పొందుతూ ఐదు రోజుల తర్వాత బుధవారం మృతి చెందాడని ఎస్ఐ శ్రావణ్ కుమార్ తెలిపారు.

స్వగ్రామానికి చేరిన మృతదేహం


శ్రీనివాస్‌గౌడ్ (ఫైల్)

కోరుట్ల రూరల్, ఆగస్టు 15: మండలంలోని యూసుఫ్ నగర్ గ్రామానికి చెందిన ఉత్కం శ్రీనివాస్‌గౌడ్(49) మృతదేహం గురు వారం స్వగ్రామానికి చెరుకుంది. ఉత్కం శ్రీనివాస్ గౌడ్ ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశమైన గత ఆరు నెలల క్రితం అప్పు చేసి దుబాయికి వెళ్లాడు. గత నెల రోజుల క్రితం శ్రీనివాస్ గౌడ్ అక్కడ ఎండదెబ్బ తగి మృతి చెందినట్లు అతని స్నేహితులు, తోట కార్మికులు ఇంటికి ఫోన్ ద్వార సమాచారం అందించారు. గల్ఫ్ కార్మిక సంఘ ఆధ్వర్యంలో మృతదేహం నెల రోజుల తరువాత స్వగ్రామానికి చెరుకుంది. స్వగామానికి శ్రీనివాస్ మృత దేహం రావడంతో కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితుల రోదనలు మిన్నాటాయి. శ్రీనివాస్ గౌడ్ అంత్రక్రియలు స్నేహితులు డబ్బులు ప్రోగ్ చేసి నిర్వహించారు. ఉపాదికి 6 నెల క్రితం వెల్లిన శ్రీనివాస్ మృత దేహంగా రావడంతో ఆ గ్రామంలో విషాదం నింపింది. శ్రీనివాస్ కుటుంబంను ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని గ్రామస్థులు కొరుతున్నారు. శ్రీనివాస్‌కు బార్య సుమలతతో పాటు కుమార్తె వైష్ణవి డీగ్రీ, అర్షవర్ధన్ కుమారుడు తొమ్మిదో తరగతి చదువుతున్నాడు.

ఫోన్ పే ద్వారా విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చు

గణేశ్‌నగర్, ఆగస్టు 15: విద్యుత్ వినియోగదారులు ఇకపైన ఫోన్ పే, భీమ్ యాప్‌ల ద్వారా విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చని టీజీ ఎన్పీడీసీఎల్ ఎస్ ఈ గంగాధర్ తెలిపారు. బీపీఎస్ సర్వీస్ వారితో ఒప్పందం కుదుర్చుకున్నామని పేర్కొన్నారు. వినియోగదారులు గమనించాలని సూచించారు.

పాఠశాలకు ఫర్నిచర్ అందజేత

గన్నేరువరం, ఆగస్టు 15: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1998-99లో పదో తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు గురువారం వారు చదువుకున్న పాఠశాలకు 40వేల విలువ గల కంప్యూటర్, పోడియం, కార్పెట్లను గురువారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఎచ్ఎం రామయ్యకు అందజేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు. కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు ఐలయ్య, అంజయ్య, రమేశ్, లక్ష్మణ్, ప్రభాకర్, రాము, ధీమంత్, శేఖర్, సునంద్, నర్సింహారెడ్డి, మల్లారెడ్డి, మధు, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

చెల్లెలిపై అన్న దాడి

- ప్రేమ వ్యవహారంలో అనుమానంతోనే...

ఇబ్రహీంపట్నం, ఆగస్టు 15: మండలంలో ఓ వ్యక్తితో ప్రేమ వ్యవహారం నడిపిస్తుందన్న అనుమానంతో చెల్లెలిపై అన్న కర్రతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు. మెట్ పల్లి సీఐ నిరంజన్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం నిజామాబాద్ జిల్లా కమ్మర్‌పల్లి మండలం గాంధీనగర్‌కు చెందిన బోదసు మానస ఇబ్రహీంపట్నం మండలం అమ్మక్క పేట గ్రామ శివారులో బ్యాంక్ సెక్టార్‌కు సంబంధించిన వాటిలో కోచింగ్ తీసుకుం టోంది. మానస అన్న రాజు కూడా అదే సెంటర్‌లో కోచింగ్ తీసుకుంటున్నాడు. కొంత కాలంగా చెల్లెలి వ్యవహార శైలిపై అనుమానం వచ్చిన అన్న, చెల్లెల్ని పలుమార్లు మం దలించాడు. గురువారం స్వాతంత్ర్య వేడుకలు ముగించుకుని ఇంటికి వెళ్తున్న క్రమంలో మండలంలోని సత్యక్కపల్లె గ్రామ శివారులోని వరద కాలువ వైపు చెల్లెల్ని ద్విచక్ర వా హనంపై ఎక్కించుకుని నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్లి చెల్లెలిలో గొడవకు దిగాడు. కోపంతో చెల్లె తలపై కర్రతో తీవ్రంగా కొట్టి హత్యాయత్నానికి పాల్పడ్డాడు. తలపై తీవ్ర గాయాలు కావడంతో ప్రాణం పోయిందనుకుని వదిలేసి పరారయ్యాడు. అటుగా వెళ్తున్న రైతులు యువతిని చూసి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు అక్కడకు చేరుకుని యువతిని నిజామాబాద్ ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలాన్ని మెట్‌పల్లి సీఐ నిరంజన్‌రెడ్డి పరిశీలించారు. యువతి తండ్రి రాములు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు జరుపుతున్నట్లు సీఐ తెలిపారు. దాడి చేసిన రాజు పరారీలో ఉన్నట్లు సీఐ తెలిపారు.

అనారోగ్యంతో కౌన్సిలర్ మృతి


మర్రి పోచయ్య(ఫైల్)

మెట్‌పల్లి, అగస్టు 15(ఇబ్రహీంపట్నం): మెట్‌పల్లి పట్టణానికి చెందిన 14వ వార్డు కౌన్సిలర్, బీజేపీ సీనియర్ నాయకులు మర్రి పోచయ్య గురవారం అనారోగ్యంతో మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మర్రి పోచయ్య కొంత కాలంగా అనా రోగ్యంలో బాధపడుతున్నాడు. ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో వైద్యం కోసం హైదారా బాద్‌లో ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పి చికిత్స అందిస్తున్నారు. చికిత్స పొందుతున్న పోచయ్య పరిస్థితి విషమించి గురువారం మృతి చెందినట్లు తెలిపారు. పోచయ్య మృతితో పట్టణంలో, వార్డులో విషాదచాయలు అలుముకున్నాయి. పార్టీలో గుర్తింపు తెచ్చుకున్నారు. మర్రి పోచయ్య మరణం పార్టీకి తీరని లోటు అని బీజేపీ నాయకులు డాక్టర్ రఘు, బీజేపీ పట్టణ అధ్యక్షుడు రమేష్, బీజేవైఎం నాయకులు నవీన్, అర్మూర్ రంజిత్ తెలిపారు.

మాంసం దుకాణాల తనిఖీలు

కోల్‌సిటీ, ఆగస్టు 15: స్వాతంత్ర్య దినోత్సవం రోజు మాంసం విక్రయాలు జరుపుతున్న మటన్, చికెన్ దుకాణాలపై గురువారం రామగుండం నగరపాలక సంస్థ పారిశుధ్య సిబ్బంది తనిఖీలు జరిపారు. ఈ సందర్భంగా దుకాణాల నుంచి 10కిలోల మాసం, నాలుగు వెయింగ్ మిషన్లను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న మాంసాన్ని పంచనామా చేసి పూడ్చివేశారు శానిటరీ ఇన్‌స్పెక్టర్లు నాగభూషణం, సునీల్ పాల్గొన్నారు.

విద్యుత్ శాఖ ఉద్యోగులకు ఉత్తమ అవార్డులు


సీఎండీ వరుణ్‌రెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న ఏడీఈ రాజు

కరీంనగర్ రూరల్, ఆగస్టు 15: ఉత్తర విద్యుత్ పంపిణీ ఆధ్వర్యంలో గుర్తించిన కరీంనగర్ మండల పరిధిలోని ఉత్తమ ఉద్యోగులకు గురువారం హన్మకొండలోని విద్యుత్‌భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో అవార్డులను అందజేశారు. కరీంనగర్ రూరల్ డివిజన్ పరిధిలో ఉత్తమ ఏడీఈ కొలుపుల రాజు, బొమ్మకల్ ఏఈ తిరుపతి, మొగ్దుంపూర్ ఏఈ నరేష్‌లకు సీఎండీ వరుణ్‌రెడ్డి ప్రశంసాపత్రాలతో పాటు అవార్డులను అందజేశారు. విద్యుత్ సమస్యలను సకాలంలో పరిష్కరించడంతో పాటు వినియోగ దారులకు సేవలందించిన డిస్కం నుంచి ఉత్తమ ఉద్యోగులుగా బహుమతులు పొందిన ఏడీఈ రాజు, ఏఈ తిరుపతి, నరేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

ఇంట్లో ప్రార్థనలు..అడ్డుకున్న స్థానికులు

కరీంనగర్ క్రైం, ఆగస్టు 15: తీగలగుట్టపల్లిలోని ఆర్టీసీ కాలనీ రోడ్‌నంబర్-7లో గురువారం ఒక ఇంటిలో కొందరు ప్రార్థనల పేరిట పెద్దగా మైక్ సౌండ్ పెట్టి ఇబ్బంది కలిగిస్తున్నారని స్థానికులు అడ్డుకుని పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి స్థానికులకు ఇబ్బంది కలిగిస్తున్న వారిని అక్కడి నుంచి పంపించి వేశారు.

అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీ పట్టివేత

సుల్తానాబాద్, ఆగస్టు 15: అక్రమంగా ఇసుకను తరలిస్తున్న లారీని సుల్తానాబాద్ పోలీసులు గురువారం పట్టుకున్నారు. మండలంలోని నర్సయ్యపల్లిలో ఈ ఇసుక లారీని పట్టుకున్నామని, ఇది ఎక్కడ నుంచి తరలిస్తున్నారనే విషయమై విచారణ జరుపుతున్నామని సీఐ సుబ్బారెడ్డి తెలిపారు. లారీని పోలీస్ స్టేషన్‌కు తరలించి డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నామని తెలిపారు.

వాడవాడలా రెపరెపలాడిన మువ్వన్నెల జెండాలు











జిల్లా పరిషత్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న కలెక్టర్ కోయ శ్రీహర్ష, న్యాయమూర్తి డాక్టర్ శ్రీనివాసరావు, రామగుండం మేయర్ అనిల్‌కుమార్, ఎన్టీపీసీ ఈడీ కేదార్ రంజన్ పాండు, జెండా వందనం చేస్తున్న బీజేపీ నాయకులు

పెద్దపల్లిటౌన్, ఆగస్టు 15: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని పలు కార్యాలయాల ఆవరణలో ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు జాతీయ జెండా ఆవిష్కరించారు. మొదటగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జెండా ఎగురవేశారు. అనంతరం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్లో, ప్రభుత్వ ఆసుపత్రిలో, పట్టణంలో ఏర్పాటు చేసిన పలు కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కలెక్టర్ కార్యాలయంలో నేరెళ్ల శారద, జిల్లా మెజిస్ట్రేట్ కలెక్టర్‌తో జాతీయ జెండా ఎగురవేశారు. అలాగే మున్సిపల్ చైర్‌పర్సన్ మమతారెడ్డి, జిల్లా జడ్జి హేమంత్‌కుమార్, ఆర్డీవో గంగయ్య, డీటీవో రంగారావు, ఫైర్ ఆఫీసర్ దేవనంది శ్రీనివాస్ తదితరులు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.

కోల్‌సిటీ : గోదావరిఖని కోర్టుల్లో గురువారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. అదనపు జిల్లా న్యాయస్థానంలో న్యాయమూర్తి డాక్టర్ శ్రీవాసరావు, మున్సిఫ్ కోర్టులో మెజిస్ట్రేట్ వెంకటేష్ గురువ జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. సాయుధ పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం ఇటీవల ఏజీపీలుగా నియమింపబడిన సీనియర్ న్యాయవాదులు జాగిరి రాజయ్య, నడిపెల్లి కిషన్‌రావు, పద్మజలను బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు తౌటం సతీష్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, సీనియర్ న్యాయవాదులు గంట నారాయణ, పింగిళి విశేశ్వర్‌రావు, రవీందర్‌సింగ్, గోపాల్‌రెడ్డి, సంజయ్, చందాల శైలజ, ప్రతినిధులు రాంటెంకి శ్రీనివాస్, పులిపాక ప్రవీణ్, సత్యనారాయణ, ఇరుగురాళ్ల రవీందర్ పాల్గొన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయ ఆవరణలో మేయర్ బంగి అనిల్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం అధికారులు, ఉద్యోగులనుద్దేశించి మాట్లాడారు. కమిషనర్ సీహెచ్ శ్రీనివాస్, అసిస్టెంట్ కమిషనర్ రాయలింగు, కార్యదర్శి రాజు, ఈఈ రామన్, కార్పొరేటర్లు మహంకాళి స్వామి, బాల రాజ్‌కుమార్, కుమ్మరి శ్రీను, నాయకులు తానిపర్తి గోపాల్‌రావు, కల్వల సంజీవ్ పాల్గొన్నారు. అలాగే ఆర్ఎఫ్‌సీఎల్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. సీఈఓ అలోక్ సింఘాల్ జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఉత్తమ సేవలు అందించిన అధికారులకు, ఉద్యోగులకు కమాండెబుల్ అవార్డులను అందించారు.

కళ్యాణ్‌నగర్ /మార్కండేయకాలనీ : రామగుండంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. రీగల్ షూమార్టు వద్ద కాంగ్రెస్ నగర అధ్యక్షుడు బొంతల రాజేష్ జెండావిష్కరణ చేశారు. పట్టణ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్, కాల్వ లింగస్వామి, దీటి బాలరాజు, ఎండీ ముస్తాఫా, బొమ్మక రాజేష్, కొప్పుల శంకర్, నాయిని ఓదెలు, దూళికట్ట సతీష్, ఫజల్‌బేగ్, కటుకం ధనుంజయ్, ఆరెల్లిశంకర్, జ్యోతి, శాంతి, ఉమారాణి, స్వరూప, మీసాల సతీష్, కీర్తి నాగరాజు పాల్గొన్నారు. గోదావరిఖని చౌరస్తాలోని బీఆర్ఎస్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ జెండావిష్కరణ చేశారు. పెంట రాజేష్, కల్వచర్ల కృష్ణవేణి, బాదె అంజలి, ఆముల నారాయణ, మిర్యాల రాజిరెడ్డి, వడ్డేపల్లి శంకర్, జాహిద్‌పాషా, మెతుకు దేవరాజు, చెలుకలపెల్లి శ్రీనివాస్, ఆడెపు శ్రీనివాస్, పిల్లి రమేష్, మొగిలి, నట్టు శ్రీనివాస్ పాల్గొన్నారు. ప్రధాన చౌరస్తాలో బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కందుల సంధ్యారాణి జెండావిష్కరించారు. మేరుగు హన్మంతుగౌడ్, పిడుగు కృష్ణ, క్యాతం వెంకటరమణ, కోమళ్ల మహేష్, మచ్చ విశ్వాస్, సాతిరి గంగరాజు, కందుల పోషం పాల్గొన్నారు. శివాజీనగర్‌లోని బీజేపీ కార్యాలయంలో బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సోమారపు లావణ్యఅరుణ్ జెండావిష్కరణ చేశారు. పెద్దపల్లి రవీందర్, జక్కుల నరహరి, సుల్వ లక్ష్మీనర్సయ్య, పద్మ, సునీల్, కోదాటి ప్రవీణ్, సురేష్, వీరయ్య, మంజుల, శివరాం పాల్గొన్నారు. స్నేహసాహితి గ్రంథాలయంలో ఏలేశ్వరం వెంకటేష్, పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షుడు బండారి రాయమల్లు, లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అధ్యక్షులు పీ మల్లికార్జున్ జెండావిష్కరణ చేశారు. వాసవ్య విద్యాలయంలో విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఎల్లప్ప, ప్రమోద్ కుమార్‌రెడ్డి, బంక రామస్వామి, వెంకటేశ్వర్లు, తానిపర్తి గోపాల్‌రావు, కోలేటి శ్రీనివాస్, చక్రవర్తి, తానిపర్తి విజయలక్ష్మి, బంక విజయలక్ష్మి, మనీష్ అగర్వాల్, ఉమారాణి పాల్గొన్నారు. అనంతరం గోదావరిఖని మెడికల్ అసోసియేషన్ అడ్డగుంటపల్లిలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ముద్దసాని దామోదర్‌రెడ్డి, రాజేందర్, తిలక్ చక్రవర్తి పాల్గొన్నారు.

కోల్‌సిటీటౌన్ : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గురువారం గోదావరిఖనిలో ఘనంగా జరిగాయి. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ జెకిషన్ ఓజా జాతీయ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం చేశారు. స్థానిక ఎన్‌సీపీ ఉత్తర తెలంగాణ కేంద్ర కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి మేకల శ్రీధర్‌యాదవ్ జాతీయజెండాను ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్షులు గోలివాడ ప్రసన్నకుమార్, చెన్నూరి నాగరాజు, బలరాంరెడ్డి, సయ్యద్ ముజాహిద్, రాజు, రాంరెడ్డి, భాస్కర్, సదానందం, జీవన్‌రెడ్డి, ప్రవీణ్ పాల్గొన్నారు. స్థానిక అన్నపూర్ణకాలనీలోని రావూస్ స్కూల్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ సాధన జాతీయ జెండాను ఆవిష్కరించారు. 11వ డివిజన్‌లో కార్పొరేటర్, యూత్ కాంగ్రెస్ రాష్ట్రకార్యదర్శి పెద్దెల్లి తేజస్విప్రకాష్ జాతీయ జెండాను ఎగురవేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సమ్మయ్య, రజని, జ్యోతి, సుభాష్, మద్దెల రాజేష్ పాల్గొన్నారు. జాతీయ మాల మహానాడు సంఘం కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు. అధ్యక్షులు పీట్టల వెంకటి, మాలెం మధు, రామస్వామి, నూకల మొండయ్య, ఎరుకల లింగమూర్తి, లక్ష్మణ్‌రావు, నంది నగేష్, మద్దెల శ్రీనివాస్, కొండ కుమార్, అశోక్, నరేష్, రమేష్ పాల్గొన్నారు.



ఎన్టీపీసీలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన

జ్యోతినగర్ : సాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం మహాత్మగాంధీ స్టేడియంలో రామగుండం ఎన్టీపీసీ ప్రాజెక్టు ఈడీ కేదార్ రంజన్ పాండు జాతీయ పతాకాన్ని ఈడీ ఎగురవేసిన అనంతరం ప్రసంగించారు. పీటీఎస్‌లోని స్టేడియంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం సీఐఎస్ఎఫ్ జవానులు, విద్యార్థులు పరేడ్ నిర్వహించారు. ఈడీ కేదార్ రంజన్ జవానుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఎన్టీపీసీ ప్రాజెక్టులో పని చేస్తున్న ఉత్తమ ఉద్యోగులు, పోటీలలో గెలిచిన విద్యార్థులకు ఈడీ ప్రశంసా పత్రాలు, బహుమతులను అందజేశారు. అలాగే ఎన్టీపీసీలోని ఆర్టీవో కార్యాలయంలో ఎంవీఐ సంతోష్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు. ఎన్టీపీసీ గుర్తింపు కార్మిక సంఘం కార్యాలయంలో, ఎఫ్‌సీఐ క్రాస్‌రోడ్డు ఆటో డ్రైవర్ల సంఘం, కాంట్రాక్టు కార్మిక సంఘం ఆఫీసు వద్ద ఐఎన్టీయూసీ జాతీయ కార్యదర్శి, ఎన్బీసీ సభ్యుడు బాబర్ సలీంపాషా జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో గుర్తింపు సంఘం అధ్యక్షుడు వేముల కృష్ణయ్య, వెల్ఫేర్ సెక్రెటరీ రమేష్, నాయకులు పాల్గొన్నారు. ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్‌లో రామగుండం సీఐ ప్రవీణ్‌కుమార్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఎస్ఐ సతీష్, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే వివిధ కార్మిక సంఘాల కార్యాలయాలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

ధర్మారం : మండలంలో గురువారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ రజిత, ఎంపీ బడీవో కార్యాలయంలో ప్రవీణ్‌కుమార్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై లక్ష్మణ్ జాతీయ పతాకాలను ఎగురవేశారు. ఆయా పార్టీల ఆధ్వర్యంలో జాతీయ పతాకాలను ఎగుర వేశారు.

ఎలిగేడు : మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ స్వర్ణ, ఎంపీడీఓ భాస్కర్ రావు, ఏవో ఉమాపతి, ఏఈ సంపత్‌రెడ్డి, ఏపీఎం సుధాకర్, పీహెచ్‌సి డాక్టర్ నిస్సిక్రిష్టాన, ఎంఈవో కవిత, హెచ్ఎంలు గండ్ర దేవేందర్‌రావు, నరేంద్రచారి, బిజిలి సదయ్య, యుపిఎస్‌పిఎస్‌లలో హెచ్ఎంలు, వివిధ గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు, గ్రామ కూడళ్లు, వివిధ కులసంఘ భవనాల్లో జాతీయ పథాకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

రామగిరి : మండలంలో స్వాతంత్ర్యం దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి, మండల కేంద్రంలోని తహసీల్దార్, ఎంపీడీవో, ఎంఈవో, పిహెచ్‌సి, పోలీస్‌స్టేషన్‌లలో స్వాతంత్ర్య వేడుకలను పురస్కరించుకొని ఆయా విభాగాల అధికారులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

కమాన్‌పూర్ : మండల వ్యాప్తంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ అరిపోద్దీన్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సురేష్, ట్రాన్స్‌కో ఏఈ కార్యాలయంలో ఏఈ రాజేందర్, ఏవో కార్యాలయంలో ఏవో బండి ప్రమోద్‌కుమార్, ప్రాథమిక వ్యవసాయ కార్యాలయంలో ఇనగంటి భాస్కర్‌రావు, బస్టాండ్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ నాయకులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. గౌడ సంగం అధ్యక్షుడు నగునూరి నర్సాగౌడ్, నాయకులు సయ్యద్ అన్వర్, జంగపల్లి అజయ్, గుర్రం లక్ష్మీల్లు, మల్యాల తిరుపతి, రంగం సత్యం ఉన్నారు.

ముత్తారం : మండలంలోని జడ్‌పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో స్వాతంత్ర్య వేడుకలను జరుపుకున్నారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డబాలాజీలు జెండాలను ఎగరవేశారు. విద్యార్థులకు పెన్నులు, నోట్‌బుక్కులు పంపిణీ చేశారు.

పాలకుర్తి : మండలంలో స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండల ప్రత్యేక అధికారి శివయ్య, ఎస్ఐ ఆర్ స్వామి, తహసీల్దార్ జ్యోతి, కేశోరాం కాంట్రాక్టు యూనియన్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముక్కెర శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపీపీ గంగాధరి రమేష్‌గౌడ్, నాయకులు సూర సమ్మయ్య, బయ్యపు మనోహర్‌రెడ్డి తదితరులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

కాల్వశ్రీరాంపూర్ : మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో స్వాతంత్ర వేడుకలు జరిగాయి. జాతీయ జెండాలు ఎగరవేసి సీట్లు పంపిణీ చేశారు. సింగిల్ విండో ఛైర్మన్ చదువు రాంచంద్రారెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ శంకర్‌గౌడ్, ఎంపీడీవో రామ్మోహనచారి, ఎస్ఐ ఓంకార్‌యాదవ్, డాక్టర్ శ్రీనివాస్, ఏఓ నాగార్జున, ఐకేపీ ఏపీఎం కనుకయ్య, వెటర్నరీ డాక్టర్ సురేష్, వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి ప్రేమ్ కుమార్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజనవేన సదయ్య తదితరులు జాతీయ జెండాను ఎగరవేశారు. ఎంపీవో గోవర్ధన్, ఏపీవోహెచ్ఈవో లక్ష్మణ్, ఏపీవో మంజుల, మాజీ ఎంపీపీ గోపగోని సారయ్యగౌడ్, మాజీ జడ్‌పీటీసీ వంగల తిరుపతి రెడ్డి, నాయకులు పులి ఇంద్రకరణ్ రెడ్డి, ఆడెపు రాజు, అల్లం దేవేందర్, రాణవేణ శ్రీనివాస్, బంగారు రమేష్, సబ్బని రాజమల్లు, మాదాసు సతీష్, శివరామ కృష్ణ పాల్గొన్నారు.

సుల్తానాబాద్ : స్వాతంత్ర్య దినోత్సవాన్ని సుల్తానాబాద్‌లో ఘనంగా జరుపుకున్నారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, వైస్ ఛైర్‌పర్సన్ బిరుదు సమత క్రిష్ణ, కమిషనర్ శోభాశంకర్, సుల్తానాబాద్ జడ్జి దుర్గం గణేష్, సీఐ సుబ్బారెడ్డి, సింగివిండో ఛైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, ఎస్ఆర్ఎస్‌పీ డీఈ మధుమతి, మండల ప్రత్యేకాధికారి జగన్మోహన్‌రెడ్డి, తహసీల్దార్ మధుసుదన్‌రెడ్డి, ప్రభుత్వ అసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ రమాదేవి తదితరులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. సుల్తానాబాద్ పట్టణంలో జరిగిన కార్యక్రమాల్లో నాయకులు మినుపాల ప్రకాశ్‌రావు, బాలాజీరావు, గాజుల రాజమల్లు, తదితరులు పాల్గొన్నారు.

పెద్దపల్లి రూరల్ : మండల పరిషత్ కార్యాలయా ఆవరణలో పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య జండాను ఆవిష్కరించారు. తహసీల్దార్ రాజ్‌కుమార్, ఏవో అలివేణి, పెద్దపల్లి సింగిల్ విండో ఛైర్మన్ మాదిరెడ్డి నరసింహారెడ్డి, ఎంఈవో సురేంద్రకుమార్‌లు జాతీయ జండాను ఎగురవేశారు. పాఠశాలల్లో విద్యార్థులు నృత్యాలు అలరించాయి.

ఓదెల : మండలంలో స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ యాకయ్య, ఎంపీడీవో తిరుపతి, ఎస్ఐ అశోక్‌రెడ్డి, సింగిల్‌విండో ఛైర్మన్ ఆళ్ళ సుమన్‌రెడ్డి, మల్లికార్జున స్వామి ఆలయం ఛైర్మన్ మేకల మల్లేశం జాతీయ పతాకాలను ఎగురవేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీడీవో తిరుపతి, మాజీ జడ్పీటీసీ గంట రాములు, వైద్యాధికారి షహబాజ్‌ఖాన్, ఎంపీవో షబ్బీర్‌పాషా, ఈవో సదయ్య పాల్గొన్నారు.

జూలపల్లి : మండలంలో స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఆయా గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఎగురవేసి వందనం స్వీకరించారు. యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు మానుమండ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

మంథని : స్వాతంత్ర్య వేడుకలను మంథనిలో గురువారం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ పెండ్రు రమ సురేష్‌రెడ్డి, ఆర్డీవో హనుమనాయక్, తహసీల్దార్ కార్యాలయంలో రాజయ్య, సీఐ రాజు, ఎంపీడీవో పూర్ణచందర్, సింగిల్ విండో ఛైర్మన్ కొత్త శ్రీనివాస్, కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ ఆధ్వర్యంలో అయిలి ప్రసాద్, ఏగోళపు శంకర్‌గౌడ్, చంద్రుపట్ల సునీల్‌రెడ్డిలు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.



కాల్వశ్రీరాంపూర్ సింగిల్ విండో కార్యాలయంలో..



పెద్దపల్లి సింగిల్ విండో కార్యాలయంలో..



పొత్కపల్లి సొసైటీ కార్యాలయంలో..



సుల్తానాబాద్‌లో..

ఘనంగా ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ జన్మదిన వేడుకలు

కళ్యాణ్‌నగర్, ఆగస్టు 15: రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ జన్మదిన వేడుకలను గురువారం గోదావరిఖనిలో ఘనంగా నిర్వహించారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి ముఖ్యఅతిథిగా మేయర్ బంగి అనీల్ కుమార్, నగర అధ్యక్షుడు బొంతల రాజేష్, కార్పొరేటర్ మహంకాళి స్వామి, కాల్వ లింగస్వామి హాజరై కేక్‌కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. రీగల్ షూమార్టు వద్ద నిర్వహించిన జన్మదిన వేడుకలకు బొంతల రాజేష్ కేక్‌కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. 39వ డివిజన్ గాంధీనగర్‌లో బ్లాక్-1 కాంగ్రెస్ అధ్యక్షుడు మాదరబోయిన రవికుమార్ కేక్‌కట్ చేసి పారిశుధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. లీగల్ సెల్ అధ్యక్షుడు కొప్పుల శంకర్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు చీరలను పంపిణీ చేశారు. అనంతరం భారీ కేక్‌కట్ చేశారు. 49వ డివిజన్ కార్పొరేటర్ సనా ఫక్రుద్దీన్ ఆధ్వర్యంలో పేదలకు సహపంక్తి భోజనాన్ని నిర్వహించారు. సింగరేణి ఏరియా ఆసుపత్రిలో పొలసాని శ్రీనివాస్ హాజరై కేక్‌కట్ చేశారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. స్వతంత్ర చౌక్‌లో మైనార్టీ సెల్ జనరల్ సెక్రటరీ మహ్మద్ మొబిన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరంలో నిర్వహించారు.

జ్యోతినగర్ : రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ జన్మదినాన్ని గురువారం ఎన్టీపీసీలో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అనుబంధ అసంఘటిత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సయ్యద్ అహ్మద్ బాబా, కాంగ్రెస్ పార్టీ జ్యోతినగర్ అధ్యక్షుడు ఎండి.ఆసీఫ్‌పాషా ఆధ్వర్యంలో వేర్వేరుగా కేక్ కట్ చేసి, పేదలకు అన్నదానం నిర్వహించారు.

యైటింక్లయిన్‌కాలనీ : రామగుండం ఎమ్మెల్యే మాక్కాన్ సింగ్ జన్మదినోత్సవాన్ని గురువారం కాంగ్రెస్, ఐఎన్టీయూసీ నాయకులు నిర్వహించారు. ఈశ్వరకృప వృద్ధాశ్రమంలో ఐఎన్టీయూసీ నాయకుడు దశరథంగౌడ్ కేక్‌కట్ చేసిన అనంతరం వారికి అన్నదానం చేశారు. రాజిరెడ్డి, రాజేష్, దామోదర్‌రావు, కొంగర రవీందర్ పాల్గొన్నారు. పట్టణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో కాలనీలోని డివిజన్‌లలో నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు.

సింగరేణిలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు



ఉత్తమ ఉద్యోగ దంపతులను సన్మానిస్తున్న జీఎం సూర్యనారాయణ



ఉత్తమ కార్మికుల కుటుంబాలను సన్మానిస్తున్న జీఎం, అధికారులు

గోదావరిఖని, ఆగస్టు 15: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం ఆర్‌జీ-1 జీఎం కార్యాలయంలో జీఎం లలిత్‌కుమార్ జెండావిష్కరణ చేశారు.అనంతరం ఎస్‌అండ్ పీసీ గార్డుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఉత్తమ కార్మికులను సన్మానించారు. విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. సేవాసమితి అధ్యక్షురాలు అనిత, అధికారులు గుప్తా, కేవీరావు, రాంమోహన్, కిరణ్‌బాబు, మల్లేషం, వీరారెడ్డి, బైద్య, వెంకటేశ్వర్‌రావు, చంద్రశేఖర్, చిలుక శ్రీనివాస్, వరప్రసాద్, బంగారు సారంగపాణి, శ్రావణ్ కుమార్, వెంకటేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

యైటింక్లయిన్‌కాలనీ : ఆర్జీ-2 ఏరియా ఉత్పత్తి లక్షాలను సాధించి సంస్థ అభివృద్ధిలో ముందుడంతోపాటు దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆర్జీ-2 జీఎం సూర్యనారాయణ పిలుపునిచ్చారు. గురువారం సీఈఆర్ క్లబ్‌లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జెండా ఆవిష్కరణ అనంతరం ఎస్‌అండ్‌పీసీ, ఎన్‌సీసీ సిబ్బంది గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఏరియాలో ఎంపిక చేసిన కార్మికులను సన్మానించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. వేడుకల్లో సేవా అధ్యక్షురాలు మాలతీసూర్యనారాయణ, ఏఐటీయూసీ బ్రాంచి సెక్రెటరీ జీ రవీందర్, సీఎంవోఏఐ అధ్యక్షుడు మదుసూదన్‌తోపాటు అధికారులు, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.



జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న ఆర్జీ-2 జీఎం

రామగిరి : స్వాతంత్ర్యం వేడుకల్లో భాగంగా జీఎం కార్యాలయం ఆవరణలో జాతీయ జెండాను ఆర్జీ-3 జీఎం సుధాకర్‌రావు ఆవిష్కరించారు. అనంతరం ఉత్తమ కార్మికుల కుటుంబాలకు సత్కరించారు. ఉత్తమ సెక్యూరిటీ గార్డులను పారితోషికంతో పాటు ప్రశంసా పత్రాలను అందజేశారు. అనంతరం విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఏపీఏ జీఎం వెంకటేశ్వర్లు, అధికారుల సంఘం అధ్యక్షుడు వెంకటరమణ, సేవా అధ్యక్షురాలు అలివేణి, విజయలక్ష్మి, అధికారులు శేఖర్‌బాబు, రఘుపతి, సత్యనారయణ, రాధాకృష్ణ, నాగేశ్వర్‌రావు, రాజేంద్ర ప్రసాద్, ఐలయ్య, శ్రీనివాస్, శ్రీహరి, నాయకులు వైవీ రావు, కోట రవీందర్‌రెడ్డి, ఎంఆర్‌సీరెడ్డి పాల్గొన్నారు. సింగరేణి సంస్థ ఆర్జీ-3 డివిజన్ పరిధిలోని సెంటినరీకాలనీ, గనులు, ప్రాజెక్టులపై గురువారం జాతీయ జెండాలను ఆవిష్కరించి ఘనంగా వేడుకలను జరుపుకున్నారు. మండలంలోని వాణి, కృష్ణవేణి, ప్రగతి పాఠశాలలకు చెందిన విద్యార్థులు జాతీయ జెండాతో ర్యాలీని చేపట్టారు.

మూడో విడత రుణమాఫీ రూ.101.75 కోట్లు

- 8,268 మంది రైతులకు ప్రయోజనం

- మూడు విడతల్లో 51,393 మంది రైతులకు రూ.375.57 కోట్లు

పెద్దపల్లి, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేస్తామని ఇచ్చిన హామీ రాష్ట్ర ప్రభుత్వం మూడో విడత రుణ మాఫీ సొమ్మును విడుదల చేసింది. గురువారం ఖమ్మంలో నిర్వహించిన రైతుల సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మూడో విడత రుణ మాఫీ అయిన కొంత మంది రైతులకు చెక్కులను పంపిణీ చేశారు. మూడో విడతలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 5644. 24 కోట్ల రూపాయల రుణ మాఫీ జరగనున్నది. ఇందులో జిల్లాలోని 8268 మంది రైతులకు చెందిన 101 కోట్ల 75 లక్షల 6 వేల 174 రూపాయల రుణ మాఫీ జరుగనున్నది. ఇప్పటి వరకు మొదటి రెండు విడతల్లో జిల్లాలోని 435 మంది రైతులకు 273 కోట్ల 82 లక్షల రూపాయల రుణ మాఫీ జరిగింది. మూడు విడతల్లో కలిపి 51,393 మంది రైతులకు 375 కోట్ల 57 లక్షల రూపాయల రుణ మాఫీ అవుతున్నది. మొదట లక్ష రూపాయల వరకు ఉన్నటు వంటి రుణాలను మాఫీ చేయగా, ఆ తర్వాత రెండు లక్షల రూపాయల వరకు ఉన్నటువంటి రుణాలు మాఫీ చేశారు. రెండు లక్షల రూపాయల రుణాలు తీసుకున్న రైతులకు రెండు లక్షల రూపాయల వరకు రుణ మాఫీ కావలసి ఉంది. రాష్ట్ర ప్రభుత్వం వద్ద తగిన బడ్జెట్ లేని కారణంగా ఇప్పట్లో రెండు లక్షలకు పైగా తీసుకున్న వారికి రుణ మాఫీ చేయడంలో జాప్యం జరగవచ్చని తెలుస్తున్నది. రెండు లక్షల పైగా ఉన్న రుణాల సొమ్మును చెల్లించిన వారి ఖాతాల్లో రెండు లక్షల రూపాయల రుణమాఫీ సొమ్మును జమ చేసే అవకాశాలున్నాయి.

ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఓరియంటేషన్ ప్రోగ్రాం

పెద్దపల్లి, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): పెద్దపల్లిలోని నందన గార్డెన్‌లో ఈనెల 17వ తేదీన ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు ఓరియంటేషన్, మోటివేషన్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్టు ఆలయ ఫౌండేషన్ సీఈవో తిట్లా రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆలయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి, ముఖ్య వక్తగా మోటివేషనల్ స్పీకర్ గంప నాగేశ్వరరావు, కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్‌లాల్, పెద్దపల్లి డీసీపీ డాక్టర్ చేతన, డీసీపీ అడ్మిన్ కె రాజు, రామగుండం ఏసీపీ ప్రతాప్, డీఈవో మాధవి, ఎంఈవో సురేందర్ హాజరుకానున్నారని తెలిపారు.

రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సన్మానం

పెద్దపల్లి, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య దినం సందర్భంగా జిల్లా కేంద్రంలో గురువారం నిర్వహించిన వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొనేందుకు వచ్చిన రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరేళ్ల శారదకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా సన్మారం పలికాయి. ఆర్అండ్‌బీ గెస్ట్ హౌస్‌లో టీపీసీసీ ప్రచార కార్యదర్శి భూషణవేణ రమేష్ గౌడ్ చైర్ పర్సన్‌ను శాలువాతో సన్మానించి పేల మొక్కను అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పాత పద్ధతిలోనే డ్యూటీలు కొనసాగించాలి

కళ్యాణ్‌నగర్, ఆగస్టు 15: గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పని చేస్తున్న అన్నివిభాగాల కాంట్రాక్టు కార్మికులను రెగ్యులరైజేషన్ చేయాలని ఏఐటీయూసీ అధ్యక్షకార్యదర్శులు అబ్దుల్ కరీం, శనిగరపు చంద్రశేఖర్ గురువారం సూపరింటెండెంట్ దయాల్‌సింగ్‌కు వినతి పత్రం అందజేశారు. దీనికి సానుకూలంగా స్పందించిన సూపరింటెండెంట్ కార్మికులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్టు వారు తెలిపారు.

ఆదివరాహస్వామి జయంత్యుత్సవాలకు రావాలంటూ మంత్రికి ఆహ్వానం

కమాన్‌పూర్, ఆగస్టు 15 : మండల కేంద్రంలోని ఆదివరహస్వామి జయంతోత్సవాలకు రావాలంటూ గురువారం జిల్లా కేంద్రంలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు హజరైన మంత్రి శ్రీధర్‌బాబుకు ఆలయ కార్యనిర్వహణాధికారి కాంతారెడ్డి, అర్చకులు కలకుంట్ల వరప్రసాద్ చార్యులు, నాయకులు ఇనగంటి రామారావులు ఆహ్వాన పత్రికను అందజేశారు.

చెక్కుల పంపిణీ

కమాన్‌పూర్, ఆగస్టు 15 : కమాన్‌పూర్ మండలంలో ఆయా గ్రామాల నుంచి కల్యాణలక్ష్మీ, షాదీముబారక్, సీఎంఆర్ఎఫ్ కింద దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు గురువారం ఇంటి వద్దే చెక్కుల పంపిణీ జరిగింది. మంత్రి శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. కమాన్‌పూర్ మండలానికి 40 సీఎంఆర్ఎఫ్, 4 కల్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ జరిగినట్లు మంత్రి వ్యక్తిగత సహాయకులు ఆకుల చంద్రశేఖర్ తెలిపారు.

స్కాలర్‌షిప్ పాస్ పుస్తకాల అందజేత

కోల్‌సిటీటౌన్, ఆగస్టు 15: గోదావరిఖని కెనరా బ్యాంక్ తిరుమల్‌నగర్ ఆధ్వర్యంలో విద్యాజ్యోతి పథకంలో భాగంగా గురువారం అశోక్‌నగర్ జడ్పీ పాఠశాల విద్యార్థులకు స్కాలర్‌షిప్ పాస్‌పుస్తకాలను బ్యాంక్ మేనేజర్ అజిత్ కుమార్ అందించారు. ప్రిన్సిపాల్ జింక మల్లేశం, సిబ్బంది రఘు, అశోక్, పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఉదారత

ఎలిగేడు, ఆగస్టు 15 : ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు 2003-2004 పూర్వవిద్యార్థులు, మిత్రులు నీటి శుద్ధీకరణ యంత్రం బహూకరించి తమ ఉదారతను చాటుకున్నారు. హెచ్ఎం గండ్ర దేవేందర్‌రావు, సీఆర్‌పీ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మెరిట్ విద్యార్థులకు నగదు పురస్కారం

రామగిరి, ఆగస్టు 15 : కల్వచర్ల ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతిలో మెరిట్ సాధించిన విద్యార్థులకు మాజీ ప్రధానాచార్యుడు సౌమిత్రి నారాయణచార్యు కుటుంబ సభ్యులు గురువారం నగదు పారితోషికం అందజేశారు. ప్రభుత్వ పాఠశాలకు బడి గంటతో పాటు రూ. 35విలువ గల సామగ్రిని పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయుడు శోభన్‌రావు, చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణరెడ్డి పాల్గొన్నారు.

ఎక్స్‌ప్రెస్ రైళ్ల హాల్టింగ్ కోసం కేంద్ర మంత్రికి వినతి

ఓదెల, ఆగస్టు 15 : మండలంలోని పొత్కపల్లి రైల్వే స్టేషన్లో పలు ఎక్స్ ప్రెస్ రైళ్లను హాల్టింగ్ చేయించాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కి రూపునారాయణపేటకు చెందిన సామాజిక కార్యకర్త నస్పూరి రామస్వామి వినతిపత్రాన్ని అందజేశారు. దీంతో రైళ్ల హాల్టింగ్‌కు అధికారుల దృష్టికి తీసుకెళ్తానని మంత్రి హామీ ఇచ్చినట్లు రామస్వామి తెలిపారు.